# 5

# పరిశుద్ధాత్మలో బాప్తిస్మము

*"మారుమనస్సు నిమిత్తము నేను నీళ్లలో మీకు బాప్తిస్మమిచ్చుచున్నాను; అయితే నా వెనుక వచ్చుచున్నవాడు నాకంటె శక్తిమంతుడు; ఆయన చెప్పులు మోయుటకైనను నేను పాత్రుడను కాను; ఆయన పరిశుద్ధాత్మలోను అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును. ఆయన చేట ఆయన చేతిలో ఉన్నది; ఆయన తన కళ్లమును బాగుగా శుభ్రము చేసి గోదుమలను కొట్టులోపోసి, ఆరని అగ్నితో పొట్టును కాల్చివేయునని వారితో చెప్పెను" (మత్తయి 3:11, 12).*

"పరిశుద్ధాత్మతో" బాప్తిస్మము పొందుట అనే ఆలోచన బైబిల్లో అయిదు సార్లు మాత్రమే కన్పించుతుంది: మత్తయి 3:11; మార్కు 1:8; లూకా 3:16; అపొ. 1:4; మరియు 11:16. క్రొత్త నిబంధనలో అది రెండు సందర్భాలకు మాత్రమే వర్తించినట్టుంది: అపొస్తలుల బాప్తిస్మము (అపొ. 1:4, 5) మరియు కొర్నేలి, అతని కుటుంబం, స్నేహితులకు సంబంధించినది (అపొ. 11:15, 16). క్రొత్త నిబంధనలో పరిశుద్ధాత్మ బాప్తిస్మము తరచుగా చూపించబడినప్పటికిని, నేడు అది ప్రతి క్రైస్తవునికని కొందరు అంటారు.

పరిశుద్ధాత్మచే యివ్వబడే బాప్తిస్మమని బైబిలు చెప్పడం లేదు.[1] క్రీస్తుచే పరిశుద్ధాత్మ బాప్తిస్మం యివ్వబడింది. మత్తయి 3:11లోని యోహాను మాటలలో యిది విదితమైయుంది: "... ఆయన పరిశుద్ధాత్మలోను ... మీకు బాప్తిస్మమిచ్చును." యోహాను యిచ్చిన దానిలో నీరు పరికరముగా వినియోగింపబడింది (మత్తయి 3:6); అయితే క్రీస్తు యిచ్చే బాప్తిస్మానికి పరిశుద్ధాత్మ పరికరమైయుంటాడు (అంటే, "ముంచుటకు," లేక పొర్లిపారుటకు). పరిశుద్ధాత్మయే బాప్తిస్మమిచ్చువాడని ఉపదేశించేవారందరు, పరిశుద్ధాత్మ కాదు ప్రభువే బాప్తిస్మమిచ్చువాడని గుర్తించకుండ తప్పిపోతారు.

నీటి బాప్తిస్మమిచ్చిన – యోహాను – పరిశుద్ధాత్మ బాప్తిస్మాన్ని గూర్చి తొలిగా ప్రస్తావించినవాడు. తనతో పోల్చితే ప్రభువైన యేసు ఎంత గొప్పవాడో తెలుపడానికి అతడు ఈ అంశాన్ని పరిచయం చేశాడు.

లూకా 3:16లో, యోహాను యిలా అన్నాడు, "నేను నీళ్లలో మీకు బాప్తిస్మమిచ్చు చున్నాను; అయితే నాకంటె శక్తిమంతుడొకడు వచ్చుచున్నాడు; ఆయన చెప్పులవారును విప్పుటకు నేను పాత్రుడను కాను; ఆయన పరిశుద్ధాత్మలోను అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును." ఈ మాటలనాధారం చేసికొని క్రైస్తవులందరు పరిశుద్ధాత్మ బాప్తిస్మాన్ని ఎదురుచూడ వచ్చుననే తత్వాన్ని ప్రదర్శించారు.

ఆలాటి తీర్మానానికి సంబంధించి రెండు ప్రశ్నలు అడుగవలసియుంది: "యోహాను మాట్లాడుతున్నది ఎవరితో?" మరియు "ఆలాటి తీర్మానం తక్కిన బైబిలు ఉపదేశానికి

ఎలా సరిపోతుంది?" మొదటి ప్రశ్నకు జవాబు చెప్పడానికిగాను యోహాను ప్రతిపాదన యొక్క సెట్టింగును ఆలోచింపవలసియుంటుంది.

లూకా యోహానును గూర్చి యిలా రాశాడు: "అతడు తనచేత బాప్తిస్మము పొందవచ్చిన జనసమూహములను చూచి – సర్పసంతానమా, రాబోవు ఉగ్రతను తప్పించుకొనుటకు మీకు బుద్ధి చెప్పినవాడెవడు?" (లూకా 3:7). అదే సందర్భంలో లూకా యిలా రాశాడు: "అందుకు జనులు – ఆలాగైతే మేమేమి చేయవలెనని అతని నడుగగా" (లూకా 3:10); జనసమూహములతో యోహాను మాట్లాడుతూ "... ఆయన పరిశుద్ధాత్మలోను అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును ..." అని అన్నాడు (లూకా 3:16).

ఆ జనసమూహాలలో "సర్ప సంతాన" మున్నారు (లూకా 3:7), అందులో పరిసయ్యులును సద్దూకయ్యులును ఉన్నారు (మత్తయి 3:7), వారు యోహానుచే బాప్తిస్మము పొందవచ్చారు. వారు మారుమనస్సు పొందనొల్లకున్నారు గనుక "అగ్నిలో పడవేయబడు" అపాయములో ఉన్నారు (మత్తయి 3:8–10). పరిశుద్ధాత్మను పొందనివారు కొందరు నిశ్చయముగా ఆ జనసమూహములో ఉన్నారు (యోహాను 14:17); మీకందరికిని పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చునని అతడు చెప్పలేదు. "ఆయన పరిశుద్ధాత్మలోను అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును" అని అతడన్నాడు.

ఫ్యాక్టరీలో క్రొత్త ఉద్యోగులకు దరఖాస్తులు పెట్టుకునే అనేకులైన వారితో ఆ ఫ్యాక్టరీ ప్రతినిధి మాట్లాడిన దానికి యోహాను ప్రతిపాదనను పోల్చవచ్చు. "బిల్ జోన్సును అతడు పరిచయము చేసి, అతడు మిమ్మును పనికి పెట్టుకుంటాడని ఆ ప్రతినిధి అన్నాడనుకో" ఇందులో, అతడు ప్రతి దరఖాస్తు దారుని ఉద్యోగములో పెట్టుకుంటాడని కాదు, ఎవరు వారిని పనిలో పెట్టుకుంటాడో అతని గూర్చి "అక్కడ ఉన్నవారికం దరికి" ఆ ప్రతినిధి తెలుపుతాడు. ఇంతకు అక్కడ యోహాను చేస్తున్నది ఈలాటిదే. పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చే ఆ మహా గొప్ప వ్యకి ఎవరో ఆయనను యోహాను పరిచయం చేస్తున్నాడు. క్రీస్తు వారికందరికి పరిశుద్ధాత్మ బాప్తిస్మమిస్తాడని అతడు చెప్పలేదు. తక్కిన లేఖన భాగాలు ఎవరు పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందాలో దాని గూర్చి ప్రత్యేకించి చూపుతాయి.

## పరిశుద్ధాత్మ బాప్తిస్మము యివ్వబడి ముగించబడింది

అపో. 1:5నందు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును గూర్చి ఆయన వాగ్దానం చేసినప్పుడు, ప్రభువు ఎవరిని అందులో చేర్చారు? ఈ వాగ్దానంలో ఉపయోగించిన సర్వనామాలను మనం ఆలోచించినట్టయితే, కేవలం అపొస్తలులను మాత్రమే ప్రభువు అందులో చేర్చినట్టు చూపుతుంది. ఈ క్రింది కొటేషన్‌లో ప్రతి సర్వనామం తరువాత "అపొస్తలులు" అనే పదం ఉపయోగించబడింది. అపొస్తలులే అక్కడ ఉద్దేశింపబడిన దాన్ని నొక్కి చెప్పడానికి యిలా చేయబడింది.

> ... ఆయన శ్రమపడిన తరువాత నలువది దినములవరకు వారి [అపొస్తలుల] కగపడుచు, దేవుని రాజ్యవిషయములను గూర్చి బోధించుచు, అనేక ప్రమాణములను చూపి వారికి [అపొస్తలులకు] తన్నుతాను సజీవునిగా కనుపరచుకొనెను. ఆయన

> వారిని [అపొస్తలులను] కలిసికొని యీలాగు ఆజ్ఞాపించెను – మీరు [అపొస్తలులు] యెరూషలేమునుండి వెళ్లక, నావలన వినిన తండ్రియొక్క వాగ్దానముకొరకు కనిపెట్టుడి; యోహాను నీళ్లతో బాప్తిస్మము ఇచ్చెను గాని కొద్ది దినములలోగా మీరు [అపొస్తలులు] పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెదరనెను (అపొ. 1:3–5).

"మీరు," "వారి" అనే సర్వనామాలు "అపొస్తలులను" సూచించేవి – ప్రత్యేకించి 3వ వచనపు ఆరంభంలో కన్పిస్తున్నాయి.

## పరిశుద్ధాత్మ బాప్తిస్మము, అపొస్తలులు

ప్రభువు ఈ వాగ్దానము చేసిన "కొద్ది దినములలోగా" (అపొ. 1:5), అపొస్తలులు పరిశుద్ధాత్మను పొందారు. పరిశుద్ధాత్మ (అపొ. 2:4) కేవలం అపొస్తలుల మీదికి మాత్రమే వచ్చినట్టు ఈ క్రింది రుజువులు చూపుతున్నాయి.

1. పరిశుద్ధాత్మ బాప్తిస్మము అపొస్తలులకు వాగ్దానం చేయబడింది.

2. అపొస్తలులను సూచిస్తూ అపొస్తలుల కార్య గ్రంథం 1వ అధ్యాయం అంతమౌతుంది. మత్తీయను గూర్చి లూకా వ్రాస్తూ, "అతడు పదునొకండుమంది అపొస్తలులతో కూడ లెక్కింపబడెను" (అపొ. 1:26) "... అందరు ఒక చోట కూడియుండిరి ... అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి" అని తెలిపాడు (అపొ. 2:1బి–4). "వారు" అనేది చివరిగా ప్రస్తావించబడిన సర్వనామం "అపొస్తలులను" నామ వాచక మును సూచిస్తుంది.

3. భాషలతో మాట్లాడుతున్న వారందరు "గలిలయు"లే (అపొ. 2:7). ఈ వాస్తవం జనసమూహాన్ని తీసివేస్తుంది, ఎందుకంటె, "వారు ఆకాశము క్రిందనుండు ప్రతి జనములోనుండి" వచ్చిన భక్తిగల యూదులు (అపొ. 2:5; 8–11 వచనాలను కూడ చూడు).

4. అపొస్తలులు జనుల దృష్టికి కేంద్రమైయున్నారు. వారు మాత్రమే పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొంది యితర భాషలను మాట్లాడుతున్నారు. అప్పుడు పేతురు ఆ పదునొకరితో కూడ లేచి నిలిచి ... "మీరు ఊహించినట్టు ఈ మనుష్యులు మత్తులుకారు" అని తెలిపాడు (అపొ. 2:14, 15). త్రాగినవారని నిందింపబడినవారే భాషలతో మాట్లాడుతున్నారు. భాషలు మాట్లాడుతున్నవారే పరిశుద్ధాత్మను పొందినవారు. నేరారోపణచేయబడిన – ఆ పదునొకరితో పాటు – పేతురు లేచి నిలిచి – "ఈ మనుష్యులు మత్తులుకారు" అని తెలిపాడు. అపొస్తలులు మాత్రమే పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందినట్టు యిది యింకా రుజువునిచ్చింది.

5. "ఈ యేసును దేవుడు లేపెను, దీనికి మేమందరము సాక్షులము" (అపొ. 2:32). క్రీస్తు పునరుత్థానానికి ప్రత్యేకమైన సాక్షులు అపొస్తలులే (అపొ. 1:22; 4:33; 10:39–42; 13:31; 1:3ను కూడ చూడు).

6. జనసమూహం మాట్లాడింది అపొస్తలులతోనే, అపొస్తలులే వారికి బదులిచ్చారు: "వారు ఈ మాట విని హృదయములో నొచ్చుకొని – సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును కడమ అపొస్తలులను అడుగగా" (అపొ. 2:37).

7. అపొస్తలులే ప్రజలకు ఉపదేశకులైయున్నారు (అపొ. 2:42). ఆత్మద్వారా దేవుని

వాక్యము యివ్వబడింది కూడ వారికేనని సూచింపబడింది (యోహాను 14:26).

8. ఆత్మ వచ్చినది మొదలు అపొస్తలులు సూచక క్రియలను మహత్కార్యములను చేయనారంభించారు అపొ. 1:8లోని ప్రభువు వాగ్దానం ప్రకారం, కొద్ది కాలం వారు మాత్రమే ఆ శక్తిని ఉపయోగించుకున్నారు.

> మరియు అనేక మహత్కార్యములును సూచక క్రియలును అపొస్తలుల ద్వారా జరిగెను (అపొ. 2:43బి).
>
> ఇదియుగాక అపొస్తలులు బహు బలముగా ప్రభువైన యేసు పునరుత్థానమును గూర్చి సాక్ష్యమిచ్చిరి (అపొ. 4:33ఎ).
>
> ప్రజలమధ్య అనేకమైన సూచక క్రియలును మహత్కార్యములును అపొస్తలులచేత చేయబడుచుండెను (అపొ. 5:12ఎ).

అటు జనసమూహముగాని, యిటు అపొ. 1:15లో ప్రస్తావింపబడిన 120 మందిగాని పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందలేదనడానికి చాలినంత రుజువుంది. పరిశుద్ధాత్మ బాప్తిస్మాన్ని ప్రభువు తన అపొస్తలులకు మాత్రమే వాగ్దానం చేశారు. పెంతెకొస్తు దినాన వారు మాత్రమే ఆ బాప్తిస్మాన్ని పొందారు.

## పరిశుద్ధాత్మ బాప్తిస్మము, తొలిగా క్రైస్తవులైన అన్యజనులు

క్రొత్త నిబంధనలో పరిశుద్ధాత్మ బాప్తిస్మం రెండు మార్లు జరిగిందట, ఆరంభంలో, అపొస్తలులు పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందారు. కొన్ని సంవత్సరాల తదుపరి, కొర్నేలియు తన స్నేహితులు ఏమి పొందారో కనుగొన్న సందర్భంలో (అపొ. 11:14-16) గతంలో జరిగిన సంభవాన్ని జ్ఞాపకం చేసికొనే అవసరత పేతురుకు ఏర్పడింది. పెంతెకొస్తున జరిగిన ఆరంభ సంఘటన మొదలు యూదులలో మరి ఎవ్వరును పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందినట్టు లేరు. కొద్ది సంవత్సరాల తరువాత రెండవ సంఘటనను పేతురు యిలా భావించినట్టున్నాడు – సున్నతి లేకుండగనే అన్యజనులలోనుండి మార్పు నొందినవారు అంగీకరింపబడతారని యూదులలోని క్రైస్తవులకు రుజువు చేయడానికి గాను మొదటి అన్యజనుల్లోనుండి మారినవారు పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందారు (అపొ. 15:7-9). మరల, గుర్తించవలసిందేమంటే, కొర్నేలియు అతని యింటివారు తరువాత అన్య జనులలోనుండి మారినవారెవరును పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందినట్టు లేదు.

అన్యజనులకు రక్షణను ప్రసాదించడం ఆయన తీర్మానమే గాని మానవ నిర్ణయం కాదని రుజువు చేయడానికి గాను, సాధారణమైన విధానంలోగాక, అసాధారణమైన ఒక కార్యాన్ని దేవుడు చేశాడు. కొర్నేలి యింటివారు మార్పుచెందినప్పుడు, అన్యజనులకు పరిశుద్ధాత్మ అంతరంగంలో నివసించేలా యివ్వబడడం మాత్రమే గాక (అపొ. 10:47; అపొ. 2:38 కూడ చూడు), ఆయన దాన్ని దాటి ముందుకు వెళ్లాడు. వారు మార్పుచెందక ముందే, ఆయన వారికి పరిశుద్ధాత్మ బాప్తిస్మాన్ని యిచ్చాడు. క్రైస్తవ్యం ఆరంభమందు ఎలా జరిగిందో అలాగే జరిగింది (అపొ. 10:44; 11:15) యూదులలోని విశ్వాసులను

ఆశ్చర్యపరచడానికి, అన్యజనులు పాపక్షమాపణ నిమిత్తమై బాప్తిస్మము పొందకమునుపే దేవుడు దీన్ని చేశాడు. అపొస్తలులమీదికి పరిశుద్ధాత్మ వచ్చిన తరువాత, పరిశుద్ధాత్మ బాప్తిస్మం యివ్వబడిందంటే యిది ఒక్కటే సంఘటన – ఇది కూడ బాప్తిస్మానికి ముందు పరిశుద్ధాత్మ యివ్వబడ్డాడు. అపొస్తలుల తరువాత పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందినట్టు రికార్డులో ఉన్నది ఈ ఒక్కసారే[2] [కొర్నేలియింట పరిశుద్ధాత్మ బాప్తిస్మం అనేది రచయిత అభిప్రాయం – తర్జుమాదారునిది కాదు].

నీళ్లలో బాప్తిస్మం పొందకముందు, క్రీస్తు ప్రభువు సయితం ఆత్మను పొందలేదు (మత్తయి 3:16, 17). కొర్నేలి యింటివారు మాత్రమే, పెంతెకొస్తు దినాన అపొస్తలులు పొందినట్టు పౌలు కూడ పొందియుండవచ్చు (అపొ. 2:38; 8:14–18; 19:5, 6), అయితే కొర్నేలి యింటివారిది మినహాయింపే గాని చట్టమేమీ కాదు. G. R. Beasley-Murray అనే గుర్తింపు పొందిన పండితుడు సరిగా అభిప్రాయపడ్డాడు: "బాప్తిస్మము లేకుండ ఆత్మ వరమును ప్రత్యేకమైనదిగానే చూడవలసియుంటుంది, దైవికమైన జోక్యాన్ని బట్టి బహుగా ప్రత్యేకమైన పరిస్థితిలో వారి అపవిత్రతను సున్నతి మరియు బలిద్వారా శుద్ధీకరింపబడకయున్నప్పుడు సయితం బాప్తిస్మమువలన అన్యజనులను సంఘములోనికి చేర్చుకొనవచ్చునను ఉపదేశాన్ని గుర్తించవలసి యుంటుంది ([అపొ.] 11:18)."[3]

అన్య జనులకు రక్షణ నేడు యివ్వబడుతున్న దానికి రుజువుగా దేవుడు ఈ ప్రత్యేక సంఘటనను ఉపయోగించుకున్నాడు. యూదుల స్వభావాన్ని బట్టి పరిశుద్ధాత్మ బాప్తిస్మమనే అసాధారణ ఉదాహరణ అవసరమైయుంది. కొర్నేలి మార్పునకు నడిపించిన సంభవాలకు ముందు, పేతురును, తక్కిన యూదులును అన్యజనులతో సహవాసము చేయకూడదనుకునే వారు "అన్యజాతివానితో సహవాసము చేయుటయైనను, అట్టివానిని ముట్టుకొనుటయైనను యూదునికి ధర్మముకాదని మీకు తెలియును. అయితే ఏ మనుష్యుడును నిషేధింపదగిన వాడనియైనను అపవిత్రుడనియైనను చెప్పకూడదని దేవుడు నాకు చూపించియున్నాడు" అని పేతురు కొర్నేలితో అన్నాడు (అపొ. 10:28).

అన్యజనులతో సహవాసము చేయకముందు వారు సున్నతి చేయబడాలని యూదులు నిర్బంధించారు (అపొ. 11:3). యూదుల మధ్య అన్యజనులు రక్షణకు అనర్హులనే భావం ఉండేది. అందువలన యూదులలోనుండి మార్పుపొందినవారు కేవలం యూదులకు మాత్రమే బోధిస్తుండేవారు (అపొ. 11:19). యూదులవలనే అన్యజనులను కూడ క్రీస్తునందు దేవుడు అంగీకరింప మనస్సు కలిగియున్నట్టు ఆయన రుజువు చేయగోరాడు.

అన్యజనులకు పరిశుద్ధాత్మ బాప్తిస్మమువలన పేతురునకును, ఆది సంఘానికిని దేవుడు నాలుగు ప్రతిపాదనలను చేశాడు: (1) యూదులలోనుండి క్రైస్తవులైనవారు అన్యజనులతో కలిసికోవచ్చు; (2) రక్షింపబడుటకు నీటి బాప్తిస్మము ద్వారా అన్యజనులు క్రైస్తవులు కావచ్చు; (3) వారు సున్నతి పొందకుండగనే, అంటే, యూదులుగా మార కుండగనే అలా చేయవచ్చు; (4) అన్యజనులలోనుండి మార్పుపొందినవారు రెండవ రకపు క్రైస్తవులుగా భావింపబడక, యూదులలోనుండి క్రైస్తవులుగా మారినవారిచేత సహోదరులు అని పిలువబడాలి. అపొస్తలులకు తప్ప మరెవ్వరికి యివ్వబడని ఈ బాప్తిస్మం ఈ అన్యజనులకు యివ్వబడడంవలన, అన్యజనులలోనుండి క్రైస్తవులైన వారు ఏవిధంగాను

తక్కువవారు కాదని దేవుడు కనుపరచాడు.

పరిశుద్ధాత్మ సాధారణమైన విధానంలో, వారికి యివ్వబడియుండినట్టయితే,[4] వారు పరిశుద్ధాత్మను పొందినట్టు బాహ్యమైన రుజువు ఏది ఉండేది కాదు. దేవుడు ఈ విధంగా కోరుకున్నట్టు నిర్వివాదమైన రుజువు ఒకటి కావలసియుంది. ఇతర సంఘటనలో జరిగినట్టు (అపొ. 8:14–18; 19:6), అపొస్తలులు చేతులుంచుటవలన దృశ్యమైన గురుతులు సంభవించినట్టయితే, అలా కోరుకున్నది నరుడేగాని దేవుడు కాదనే తీర్మానం జరిగేదే.

ఐగుప్తులో సూచకక్రియలు ఆయన జరిగించినప్పుడు (నిర్గమ. 10:2)ను, తాను దేవుని కుమారుడని గుర్తింపబడుటలో యేసు సూచక క్రియలను ఉపయోగించుటలోను, ప్రకృతి చట్టాలను ఎలా అధిగమించడం జరిగిందో అలాగే దేవుడు యిక్కడ ఒక ప్రత్యేక కార్యాన్ని జరిగించాడు (యోహాను 20:30, 31). కొర్నేలి యింట జరిగిన ప్రత్యక్షతయందు, పేతురు కాదు, దేవుడే అన్యజనులకు పాపక్షమాపణను ప్రసాదించాడు.

రక్షణకొరకును క్రీస్తు శరీరములోని సాటి అవయవములుగా ఉండునట్టును అన్యజనులను దేవుడే కోరుకొనినట్టు ఈ పరిశుద్ధాత్మ బాప్తిస్మమునందు పేతురుకు రుజువు చేయబడింది. యూదులలోనుండి క్రైస్తవులైనవారితో వీరు సమానముగా భావించబడాలి. సంఘటనల వరుస క్రమంలో చివరికి పేతురు ఈ తీర్మానానికి నడిపింపబడ్డాడు. లేచి ఆయా జంతువులను చంపుకొని తినుమని పేతురు ముమ్మారు దర్శనంలో చెప్పబడ్డాడు (అపొ. 10:16). ఆ దర్శనాన్ని గూర్చి అతడు ఆలోచించుకొనుచుండగా, "సందేహింపకుండ" అన్యజనుల వెంట వెళ్లుమని అతడు ఆత్మచే చెప్పబడ్డాడు (అపొ. 10:20). "ఏ మనుష్యుడును నిషేధింపదగినవాడనియైనను అపవిత్రుడనియైనను చెప్పకూడదనే" నిర్ణయానికి పేతురు వచ్చి చేరుకున్నాడు (అపొ. 10:28). ఈ వాస్తవాలను ఆధారం చేసికొని అతడు అన్యజనులతో సహవాసం చేయడానికి యిష్టపడ్డాడు, "దేవుడు పక్షపాతి కాడని నిజముగా గ్రహించి ... ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడుచుకొనువానిని ఆయన అంగీకరించునని" అతడు విశ్వసించాడు (అపొ. 10:35).

ఈ స్థితిలోకూడ పేతురునకు యింకను అధికమైన రుజువు కావలసియుండింది. అన్యజనులు సాధారణమైన వారో లేక అపవిత్రులో అనే ఆలోచనను మానివేయడం మాత్రమే గాకుండ, వారికి దేవుని రక్షణను కనుపరచి వారిని సహోదరులుగా అంగీకరించవలసియుండింది. రక్షణకు పాత్రులుగా యూదులు అన్యజనులను అంగీకరించినట్టు పేతురును యూదులలోనుండి వచ్చిన విశ్వాసులను ఒప్పించడానికి గాను మరొక సూచక క్రియ అవసరమైయుంది. పరిశుద్ధాత్మ బాప్తిస్మం ద్వారా భాషలు మాట్లాడే శక్తిని ఈ విధంగా దేవుడు అన్యజనులకు ప్రసాదించాడు. "మనవలె పరిశుద్ధాత్మను పొందిన వీరు బాప్తిస్మము పొందకుండ ఎవడైనను నీళ్లకు ఆటంకము చేయగలడా?" అని పేతురు ప్రశ్నించాడు (అపొ. 10:47). తన భావము తేటగా వ్యక్తపరచబడింది: దేవుడు అంగీకరించినవానిని నరుడు నిరాకరించకూడదు.

"పెంతెకొస్తునందు అపొస్తలులకు సంభవించిందే కొర్నేలి, అతని స్నేహితుల మీద కుమ్మరింపబడిందని పేతురు గుర్తించాడు" అని Gareth L. Reese అన్నాడు.[5] పేతురు యిలా తీర్మానించాడు: "... ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసముంచిన మనకు

అనుగ్రహించినట్టు దేవుడు వారికి కూడ సమానవరము అనుగ్రహించియుండగా, దేవుని అడ్డగించుటకు నేను ఏపాటివాడను" (అపో. 11:17). నరుడు కాదు, దేవుడే ఈ ఎన్నిక చేసినట్టు అన్యజనులకు పరిశుద్ధాత్మ బాప్తిస్మమిచ్చుటవలన పేతురుకు రుజువు చేయబడింది. అప్పుడు పేతురుకును యూదులలోనుండి వచ్చిన యూదులకు మాత్రమే అది రుజువైయుండక, తరువాత వచ్చిన ప్రతి తరమువారికిని అదియే రుజువుగా నిలిచియుంది. ఒకసారి దేవుడు రుజువుచేసింది మరెన్నడును రుజువు చేయబడనవసరము లేదు – సున్నతి లేకుండను, ధర్మశాస్త్రము లేకుండగను దేవుడు అన్యజనులను అంగీకరించును (అపో. 11:3; 15:1, 7–9).

అపో. 11లోని పేతురు ప్రతిపాదనను గూర్చి Frederick Dale Bruner యిలా రాశాడు: " 'మొదట మనమీదికి దిగిన ప్రకారము' (15 వ.) పరిశుద్ధాత్మ [కొర్నేలి] యింటివారి మీదికి వచ్చినట్టు అతడు నొక్కి చెప్పాడు. ఈ రిమార్కు చాల ప్రాముఖ్యమైనది. "ప్రతి ఒక్కనిమీదికి ఎల్లప్పుడు ఎలా వస్తాడో అలాగే కొర్నేలి యింటివారికి ఆయన దిగివచ్చాడని పేతురు చెప్పలేదు."[6]

గుప్తమైయున్నది తేటగా కన్పిస్తుంది (పౌలు లెక్కింపబడినట్టయితే) పెంతెకొస్తు నుండి మరెవ్వరు పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందియుండలేదు. "ఆరంభంలో" అపొస్తలులు మొదటివారు; కొర్నేలి యింటివారి యొద్దకు వచ్చేవరకు మరెవ్వరున్నట్టులేరు. ఆ విధంగా బాప్తిస్మం పొందినవారు వీరు మాత్రమే. ఆ సంఘటన యూదులు క్రైస్తవులయ్యే ద్వారం తెరిచింది, చివరికి అన్యజనులకు ద్వారం తెరిచింది. ఒకే విధంగా యూదులకును అన్యజనులకును ద్వారం తెరుచుటవలన, క్రైస్తవులైన యూదులును అన్యజనులును ఆయనతో ఒకే విధమైన సంబంధం కలిగియున్నట్టు దేవుడు ఉదాహరించాడు.

క్రైస్తవులుగా మారిన సున్నతి లేని అన్యజనుల అంతస్థును గూర్చిన ప్రశ్నలు రేగిన తరువాత కాలంలో పేతురు ఈ సంఘటనలనే వినియోగించాడు. "సహోదరులారా, ఆరంభమందు అన్యజనులు నానోట సువార్త వాక్యము విని విశ్వసించులాగున మీలో నన్ను దేవుడేర్పరచుకొనెనని మీకు తెలియును. మరియు హృదయములను ఎరిగిన దేవుడు మనకు అనుగ్రహించినట్టుగానే వారికిని పరిశుద్ధాత్మను అనుగ్రహించి, వారిని గూర్చి సాక్ష్యమిచ్చెను" (అపో. 15:7, 8). పరిశుద్ధాత్మ బాప్తిస్మము, కొనసాగించే బాప్తిస్మము కాదని యిది సూచిస్తుంది.

మరో విషయము విదితమైయుంది, పాపక్షమాపణ నిమిత్తము దేవుడు యూదులకును అన్యజనులకును కావలసినదిగా కోరిన షరత్తులు ఒక్కటే. తాను రక్షింపబడవలసిన మాటలను పేతురు కొర్నేలితో చెప్పవలసియుండెను (అపో. 11:14). పరిశుద్ధాత్మను గూర్చి పేతురు ఏమియును చెప్పలేదు. అయితే నమ్మి బాప్తిస్మం పొందుమని మాత్రం పేతురు తెలియజేశాడు (అపో. 10:43, 47, 48). రక్షింపబడడానికి కావలెనని ప్రభువు సూచించిన సంగతులు యివే: "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును" (మార్కు 16:16ఎ). "మారుమనస్సు పొంది ప్రతివాడును యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడని" అతడు యూదులకు తెలిపాడు (అపో. 2:38ఎ). అదేవిధంగా, "యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందునట్లు అతడు యూదులకు ఆజ్ఞాపించాడు" (అపో.

10:48ఎ). పరిశుద్ధాత్మ బాప్తిస్మము నీటిబాప్తిస్మానికి బదులుగా వచ్చింది కాదు. కాని కొర్నేలియు అతని అన్యజనపు యింటివారును నీళ్లలోనికి పొందనాజ్ఞపించుటకు పేతురుకు అది ఆధారము కలుగజేసింది (అపొ. 10:43, 47, 48).

రక్షణను కనుపరచుటకు పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఒక వరము కాదు. పెంతెకొస్తు దినాన అపొస్తలులు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందింది (అపొ. 1:4, 5; 2:4) శక్తిని పొందుటకే గాని (అపొ. 1:8) రక్షణకు కాదు. బాప్తిస్మమిచ్చు యోహాను, తల్లి గర్భములో నుండినప్పుడే పరిశుద్ధాత్మ యివ్వబడినవాడైయున్నాడు (లూకా 1:15). ఇది రక్షణ కొరకు కాదు, కాని ఒక ప్రత్యేకమైన పని నిమిత్తము దేవుడు అతని ఏర్పరచుకున్నాడని సూచించడానికి మాత్రమే. రక్షణ పొందడానికి పరిశుద్ధాత్మ యివ్వబడినట్టు క్రొత్తనిబంధనలో ఏ సూచనయు లేదు. కుమారులైనవారికి ఆయన అనుగ్రహింపబడ్డాడు (గలతీ. 4:6), దేవుని కుమారులనుగా చేయుటకు మాత్రము కాదు.

అన్యజనులు దేవుని వాక్యమును అంగీకరించిరను సమాచారము క్రైస్తవులుగా మారిన యూదులకు అందింది (అపొ. 11:1). పెంతెకొస్తు దినాన మూడువేలమంది యూదులు ఎలాగో అలాగే అన్యజనులు దేవుని వాక్యమునకు విదేయత చూపినప్పుడు అలాగే: “అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి” (అపొ. 2:41ఎ). “మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి” అనే పేతురు ప్రతిపాదనను (అపొ. 2:38ఎ) సంతోషముతో అంగీకరించినవారు. పేతురు ద్వారా అన్యజనులుకూడ అదే సందేశాన్ని పొందారు.

వారు రక్షింపబడుటకు అనుసరించిన విధానమేమి? వారు వాక్యం విన్నారు, యేసునందు విశ్వాసముంచారు, మారుమనస్సు పొంది, బాప్తిస్మం పొందారు. బైబిలులోని యితర లేఖన భాగాలు అదే నమూనాను కనుపరచుతున్నాయి (మార్కు 16:16; అపొ. 2:38; 22:16; కొలస్సీ. 2:12, 13; 1 పేతురు 3:21). అన్యజనుల ఆరంభంలో జరిగిన ఒక ప్రత్యేకత వారి పరిశుద్ధాత్మ బాప్తిస్మం.

ఈ అన్యజనులకు పరిశుద్ధాత్మ బాప్తిస్మమివ్వడంలో, దేవుడు అన్యజనులను అంగీకరించిన తన యిష్టం కనుపరచబడింది. అంతేగాక, వారు క్షమింపబడడానికి ఏ ప్రత్యేకమైన షరత్తు అక్కరలేదని యిందు చూపబడింది (అక్కడ ఒక్కటే ప్రత్యేకత ఏమంటే, దేవుడు అన్యజనులను అంగీకరించినట్టు పరిశుద్ధాత్మ బాప్తిస్మం ఉపయోగింపబడింది). వారు సువార్తను అంటే (అపొ. 15:7) వారు రక్షింపబడు సందేశాన్ని పొందవలసినవారై యున్నారు (అపొ. 11:14; రోమా 1:16; ఎఫెసీ. 1:13). అంతకు ముందే రక్షింపబడ్డారని చూపడానికి వారు పరిశుద్ధాత్మను పొందలేదు, కాని సువార్తద్వారా రక్షణ యివ్వబడ్డారని చూపడానికి అలా జరిగింది (అపొ. 15:7-9). కొర్నేలి సందర్భంలో దేవుడు, సహజమైన విధానానికి వేరుగా పని జరిగించినట్టున్నాడు (యోహాను 14:17) పేతురు కాదు, తానే అన్యజనులకు రక్షణ ద్వారం తెరిచినట్టు రుజువు చేసికొనడానికి మాత్రమే దీనిని జరిగించాడు.

తొలిగా మార్పు పొందిన ఈ అన్యజనుల ద్వారా, ఏ జనములోనుండైనా, ప్రభువైన యేసు అధికారాన్ని అంగీకరించి, నీటి బాప్తిస్మం పొందినవారిని రక్షించునని దేవుడు కనుపరచాడు.

అన్యజనులకు ద్వారాన్ని తెరవడంలో, రక్షణకు బాప్తిస్మము అవసరము లేదనే ప్రతిపాదన చేయలేదు గాని, దాని ఆవశ్యకత నొక్కి చెప్పబడింది (అపొ. 10:47, 48).

## క్రొత్త నిబంధనచే ఆజ్ఞాపింపబడిన ఒకే బాప్తిస్మం

క్రొత్త నిబంధనలో పలువిధములైన "బాప్తిస్మములు" ప్రస్తావించబడియుండగా, ప్రజలందరికి సంబంధించిన ఒకే బాప్తిస్మం ఎఫెసీ. 4:5లో పౌలుచే గుర్తించబడింది. బాప్తిస్మమిచ్చు యోహాను బాప్తిస్మం యికను ఏ మాత్రమును వర్తించేది కాదని ఎఫెసులో ప్రదర్శింపబడింది (అపొ. 19:1–5). మోషేను బట్టి బాప్తిస్మము పొందిన ఇశ్రాయేలీయులు (1 కొరింథీ. 10:2) తప్పక నేటి జనులైయుండరు. శ్రమల బాప్తిస్మాన్ని క్రీస్తు అనుభ వించారు (లూకా 12:50; మార్కు 10:38, 39 కూడ చూడు). శిక్షకొరకైన అగ్ని బాప్తిస్మం యింకను భవిష్యత్తులో ఉంది (మత్తయి 3:10–12). బాప్తిస్మ మొక్కటే అని పౌలు సూచించినది వీటిలో ఒక్కటియు కాదు. క్రైస్తవుల మధ్య కామన్‌గా ఉన్న ఒక్కటే బాప్తిస్మం నీటి బాప్తిస్మం (మత్తయి 28:19), ఎందుకంటె, మనం నీటి ద్వారా క్రీస్తులోనికి బాప్తిస్మం పొందాం. నీటి బాప్తిస్మమందు ప్రజలందరు ఏకం చేయబడతారు (గలతీ. 3:27, 28). పౌలు ఎఫెసీయులకు వ్రాసినప్పుడు నిలిచియుండిన బాప్తిస్మం నీటి బాప్తిస్మమే.

### పరిశుద్ధాత్మలో బాప్తిస్మము కాదు

"ఏలయనగా, యూదులమైనను, గ్రీసు దేశస్థులమైనను, దాసులమైనను స్వతంత్రులమైనను మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి" అన్న పౌలు ప్రతిపాదనను బట్టి (1 కొరింథీ. 12:13), ఎఫెసీ. 4:5లో చెప్పబడిన ఒకే బాప్తిస్మము పరిశుద్ధాత్మ బాప్తిస్మమేయని కొందరు అభిప్రాయపడ్డారు Bruner యిలా సూచించాడు:

> క్రీస్తులోనికి బాప్తిస్మాన్ని దాటి రెండవ, తరువాత వచ్చెడి పరిశుద్ధాత్మ బాప్తిస్మాన్ని గూర్చి ఈ లేఖనం మాట్లాడినట్టు వ్యాఖ్యానించినట్టయితే, లేఖన భాగంలోని మాటలను ఉల్లంఘించడం మాత్రమే గాక – అందరము ... అందరము అనేది కొందరే అంటే – కొరింథీలోని లేఖన సందర్భము దాని ఉద్దేశాన్ని అతిక్రమించినట్టౌతుంది. కొరింథీయుల పట్ల భారమైన సందేశమేమంటే క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినవారు ఏకమై యుండాలనేది.[7]

బాప్తిస్మమును గూర్చి బాగుగా పఠించిన మీదట 1 కొరింథీ. 12:13లో పౌలు తెలిపిన బాప్తిస్మమును గూర్చి ఈ క్రింది సంగతులు తేటబడుతున్నాయి:

> ఒక్క శరీరములోనికి తెచ్చుట ద్వారా విశ్వాసులందరిని ఏకం చేసే ఈ బాప్తిస్మం అందరు పొందారని పౌలు అంటున్నాడు. ఇందులో గుప్తమైయున్న వాదమేమంటే, వారిసాంఘీక స్థితి, పూర్వగాథ, జాతి వగైరాలతో నిమిత్తం లేకుండ అందరు ఒక్క శరీరములో ఉన్నారు – పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిన ప్రత్యేకింపబడిన కొందరు

మాత్రమే అయ్యుంటే పౌలు బోధించిన ఏకత్వంలోనికి అందరు తేబడునట్లు అందరు ఆ ఒక్క ఆత్మచే బాప్తిస్మం పొందలేదని చెప్పవలసిందే.

పరిశుద్ధాత్మ బాప్తిస్మం పరిమితియైన కొందరు మాత్రమే పొందియుండగా, అపొస్తలుల కార్య గంథ్రం ప్రకారం విశ్వాసులందరిచే అనుభవింపబడే ఒకే బాప్తిస్మం నీటి బాప్తిస్మం. ఈ హేతువు చేత, నీటి బాప్తిస్మము ద్వారా పరిశుద్ధాత్మ విశ్వాసులందరిని ఒక్క శరీరములోనికి తీసికొనివస్తాడు. అందరు పరిశుద్ధాత్మచే ఒక్క శరీరములోనికి బాప్తిస్మం పొందుతారనే తీర్మానం అపొస్తలుల కార్య గ్రంథపు చారిత్రక రుజువుగా పరిగణించదు.[8]

క్రొత్త నిబంధనలో ప్రస్తావించబడిన పరిశుద్ధాత్మ బాప్తిస్మము అద్భుతశక్తులు మరియు/ లేక దైవిక ప్రత్యక్షత సంబంధించినదియే గాని, వ్యక్తిగత అంతర్ నివాసానికి సంబంధించింది కాదు. పరిశుద్ధాత్మ బాప్తిస్మమును గూర్చి ప్రభువు తన అపొస్తలులతో చెప్తూతూ ... "మీరు ... నావలన వినిన తండ్రియొక్క వాగ్దానము కొరకు కనిపెట్టుడి" అని తెలిపారు (అపొ. 1:4), మత్తయి 10:19, 20; యోహాను 14:17, 26; 15:26; 16:7–15; 20:22ల్లో దాఖలు చేయబడిన ఆయన ప్రతిపాదనలను ఆయన యిక్కడ సూచించారు. ఈ వాగ్దానాలను ఆయన తన అపొస్తలులకు మాత్రమే చేశారు.

పరిశుద్ధాత్మ యొక్క రాకతో ఆయన తన అపొస్తలులకు చేసిన రెండు వాగ్దానాలు నెరవేర్చబడవలసియుండెను: సర్వసత్యములోనికి దైవికమైన నడిపింపు (యోహాను 14:26; 16:13), మరియు శక్తి (అపొ. 1:8). పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఎల్లప్పుడు వీటితో సంబంధం కలిగియుంటాయి. నడిపింపుకును శక్తికినీ సంబంధించి వేరైన పరిశుద్ధాత్మ వరములు పరిశుద్ధాత్మ యొక్క యిష్టముపై ఆధారపడియుంటాయి (1 కొరింథీ. 12:11; హెబ్రీ. 2:4). కొర్నేలియు, అతని యింటివారును పరిశుద్ధాత్మతో బాప్తిస్మము పొందినవారైనా (అపొ. 11:15, 16), అపొస్తలులవంటి వరములు పొందినవారు కారు (అపొస్తలులకు ప్రత్యేకమైన చిహ్నములు యివ్వబడ్డాయి; 2 కొరింథీ. 12:12) కొర్నేలి గాని తక్కినవారు గాని అపొస్తలులవలె సర్వసత్యములోనికి నడిపింపబడినవారు కారు.

## అగ్నిలో బాప్తిస్మము కాదు

పరిశుద్ధాత్మ బాప్తిస్మముతో కూడ ప్రస్తావింపబడినా, అగ్ని బాప్తిస్మము దానికి సంబంధించింది కాదు. అగ్ని బాప్తిస్మం పొందేవారు ప్రభువుచే శిక్షగా అగ్నిలో ముంచబడే వారు (మత్తయి 3:12).

Jack Lewis యిలా అన్నాడు,

ఒకే బాప్తిస్మం రెండు ముఖ్య భాగములతో (elements) కూడినదని తరచుగా వాదింపబడింది. వ్యాకరణ రీత్యా వాదం కొరకు ఏదైనా చెప్పవచ్చు. కాని సందర్భము చెప్పబడిన దానికి ముందు వెనుకల రెండు గుంపుల తారతమ్యాన్ని సూచిస్తుంది. "అగ్ని" 10 వచనంలో ఫలింపని చెట్లను దహించడానికిని, 12 వచనంలో పొట్టును దహించడానికి సూచింపబడింది ... నరకాగ్ని – అగ్ని గుండము (ప్రకటన 20:15) – యిక్కడ సూచింపబడినట్టుంది. ఇక్కడ అగ్ని పరిశుద్ధాత్మకు కాక, తీర్పుకు గురుతైయుంది. పెంతెకొస్తు అగ్ని తరచుగా ఈ వచనంతో జతచేయబడుతుంది.

"అగ్ని జ్వాలలవంటి నాలుకలు" అని చెప్పబడిందిగాని (అపో. 2:3) – అగ్ని అని అక్కడ చెప్పబడలేదు.[9] (అగ్ని బాప్తిస్మము తీర్పుకు సంబంధించిందే పెంతెకొస్తుకు సంబంధించింది కాదు).

అగ్ని బాప్తిస్మము పొందగోరడానికి బదులు మనం దానినుండి తప్పించుకోవాలి. సాధారణంగా అగ్ని శిక్షను సూచిస్తుంది (మత్తయి 3:10; 5:22; 7:19; 13:40, 42, 50; 18:8, 9; 25:41). మీరు "పరిశుద్ధాత్మలో బాప్తిస్మంపొందుతారని" ప్రభువు తన అపొస్తలులకు తెలిపినప్పుడు, ఆయన అగ్నిని అందులో చేర్చలేదు (అపో. 1:5). పరిశుద్ధాత్మ బాప్తిస్మమును గూర్చి ప్రభువు చెప్పిన దానిని పేతురు జ్ఞాపకం చేసికొన్నప్పుడు "అగ్ని"ని అతడు అందులో చేర్చలేదు (అపో. 11:15, 16). అటు పరిశుద్ధాత్మ బాప్తిస్మముతో గాని యిటు "ఒక్కటే అయ్యున్న బాప్తిస్మముతో" గాని అగ్నిని మనం జత చేయకూడదు (ఎఫెసీ. 4:5).

## నీటిలో బాప్తిస్మము

లేఖన భాగంలో బాప్తిస్మమనేది మనుష్యుడు యిచ్చే దానిని సూచించడమైతే, అది తప్పక నీటి బాప్తిస్మమైయుంటుంది. దేవునిచే యివ్వబడే బాప్తిస్మం పరిశుద్ధాత్మ బాప్తిస్మం. క్రొత్త నిబంధనలో "బాప్తిస్మమ"ని కన్పించేది, మరి ఏయితర పదములతో చుట్టబడనిదియైతే అది నీళ్లలో బాప్తిస్మమని చెప్పాలి.

"బాప్తిస్మాని"కి యిచ్చిన తన నిర్వచనములో Albrecht Oepke ఈ భావాన్ని చేర్చాడు: "సందర్భం మరో విధంగా చెప్పకపోయినట్టయితే, క్రొత్త నిబంధన బాప్తిస్మము నీటి బాప్తిస్మముగా భావించాలి. బాప్తిస్మమంటేనే సాంకేతికంగా నీళ్లలో బాప్తిస్మమివ్వడం అని అర్థం. అందువలన దేనిలో బాప్తిస్మమో సూచించడం అవసరం."[10]

క్రిందనున్న చార్టును పరికించు, పరిశుద్ధాత్మ బాప్తిస్మాన్ని, నీటి బాప్తిస్మాన్ని అది పోల్చుతుంది. చార్టులోని సమాచారాన్ని తేలికగా అర్థం చేసికోవచ్చు, వివరణ అవసరముండదు, అయితే ఫలితాలను గూర్చి కొంత చెప్పవలసియుంటుంది (10వ పాయింటును చూడు) పరిశుద్ధాత్మ బాప్తిస్మం మూలంగా అటు యూదుల్లోనుండి గాని అన్యజనులలోనుండి గాని – అపొస్తలులుగా గాని, దేవుని పిల్లలుగా గాని మారలేదు. మార్పుపొందినవారు ఎల్లప్పుడు దేవుని పిల్లలయ్యారు – అదియు నీటిమూలముగాను ఆత్మ మూలముగాను జన్మించుట ద్వారా (యోహాను 3:5; రోమా 6:4; గలతీ. 3:26, 27; కొలస్సీ. 2:12, 13).

# ముగింపు

ప్రత్యేకమైన తన ప్రతినిధులుగా ఉండ సిద్ధపరచడానికి క్రీస్తువారిచే అపొస్తలులకు పరిశుద్ధాత్మ బాప్తిస్మము యివ్వబడింది. ఈ బాప్తిస్మానికి సంబంధించి, క్రీస్తు తన వాక్యాన్ని వారికి బయలుపరచారు. శక్తితో నింపి తన అపొస్తలులుగా వారిని ప్రత్యేకపరచుకున్నారు (2 కొరింథీ. 12:12). గతంలో అపొస్తలులకు మాత్రమే యిచ్చిన పరిశుద్ధాత్మ బాప్తిస్మాన్ని (కొర్నేలి

యింటివారికిచ్చి) క్రీస్తు రాజ్యములో అన్యజనులు మొదట శ్రేణి క్రైస్తవులని రుజువు చేశారు. గతంలో – యూదులు అన్యజనులని – దూరస్థులైయుండిన రెండు వర్గాలవారిని క్రీస్తునందు ఆయన సంఘములో సమానవారసులనే దేవుని ఉద్దేశాన్ని నెరవేర్చుటకు పరిశుద్ధాత్మ బాప్తిస్మం యివ్వబడింది (ఎఫెసీ. 2:11–16). మొదట అపొస్తలులకిచ్చిన బాప్తిస్మాన్నే తొలి అన్యజనులకు యివ్వడం ద్వారా దేవుడు పక్షపాతి కాదని కనుపరచాడు ఈలాగున ఆయన ఉద్దేశాలు నెరవేర్చబడిన మీదట పరిశుద్ధాత్మ బాప్తిస్మం ఎవరికిని అవసరం లేకపోయినందున అప్పటినుండి యిక ఎవరికిని పరిశుద్ధాత్మ బాప్తిస్మం యివ్వబడలేదు.

పరిశుద్ధాత్మ బాప్తిస్మం ప్రత్యేకమైన ఉద్దేశం కొరకు నియమించబడినందున. కేవలం కొందరు మాత్రమే దాన్ని పొందారు. నేడు క్రైస్తవులందరు పరిశుద్ధాత్మ బాప్తిస్మాన్ని పొందువారైయున్నట్టయితే, అపొస్తలులవలె అందరు అద్భుత వరాలు గలవారైయుండాలి. లేకుంటే, దేవుడు తమ్మును ఏర్పరచుకున్నట్టు, మార్పు పొందిన తొలి అన్యులవలెనైనా అయ్యుండాలి. ఇట్టి పరిస్థితులు క్రొత్త నిబంధన బయలుపరచబడిన కాలంలో అవసరమైయుంటే, నేడు అవి ఎందుకు అవసరమైయుండవు?

పరిశుద్ధాత్మ బాప్తిస్మం వెదకిందో, అడిగిందో లేక మానవ ప్రయాసవలన పొందిందో కాదు. దేవుడు తన సొంత చిత్తప్రకారము తన దైవికమైన ఉద్దేశాల ప్రకారం జరిగించాడు. ఈ బాప్తిస్మం కావాలని నేడు ప్రయాసపడేవారు అటు ఆజ్ఞాపించని, యిటు వాగ్దానము చేయని దాన్ని పొందగోరుతున్నారు. అలాటి బాప్తిస్మాన్ని లేఖనాలు రెండు సంఘటనలను బయలుపరచుతుండగా (పౌలును చేర్చకుండ), ఈ బాప్తిస్మము అన్ని కాలాల్లో ఉన్న ప్రజలకందరికి కాదని గుర్తించాలి.

సూచనలు

[1]"పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము," "పరిశుద్ధాత్మతో బాప్తిస్మమని" రెండు బాప్తిస్మము లున్నట్టు కొందరు వాదిస్తారు. అలాటి బోధ సరియైనది కాదు. "in" "తో" అని తర్జుమా చేయబడిన మత్తయి 3:6, 3:11లోని గ్రీకు పదం "లో" అని తర్జుమా చేయవచ్చు – అయితే "తో" లేక "చే" అని సరిగ్గా తర్జుమా చేయవచ్చు. రెండు రకాలైన పరిశుద్ధాత్మ బాప్తిస్మాలు లేఖనాల్లో బోధింపబడలేదు. [2]పౌలు పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందినట్టు మనం ఊహించవచ్చునే గాని, తీర్మానంగా రుజువుచేయలేము. 2 కొరింథీ. 12:11లోని ప్రతిపాదనలో పౌలు బాప్తిస్మం పొందినట్టు గుప్తమైయుండవచ్చు … . [3]G. R. Beasley-Murray, *Baptism in the New Testament* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 108. [4]నేడు పరిశుద్ధాత్మను పొందే సహజమైన మార్గం దేవుని బిడ్డగా ఆనాటి క్రొత్త నిబంధన సంఘములో ఉన్నట్టుగా మారడం (గలతీ. 3:26, 27) పాప క్షమాపణ నిమిత్తం బాప్తిస్మం పొందడం (అపొ. 2:38). [5]Gareth L. Reese, *New Testament History, Acts* (Joplin, Mo.: College Press, 1988), 404. [6]Frederick Dale Bruner, *A Theology of the Holy Spirit* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1970), 194. [7]Ibid., 292. [8]Owen D. Olbricht, *Baptism: New Birth or Empty Ritual?* (Delight, Ark.: Gospel Light Publishing Co., 1994), 108-9. [9]Jack Lewis, *The Gospel According to Matthew*, Part 1, The Living Word Commentary, ed. Everett Ferguson (Austin, Tex.: Sweet Publishing Co., 1976), 63. [10]Albrecht Oepke, *"Bapto, baptizo," Theological Dictionary of the New Testament,* ed. Gerhard Kittel, trans. Geoffrey W. Bromiley, vol. 1 (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), 539.

## ఆత్మ బాప్తిస్మానికి మరియు నీటి బాప్తిస్మానికి పోల్చిచూపుట

| పరిశుద్ధాత్మ బాప్తిస్మము | నీటి బాప్తిస్మము |
|---|---|
| 1. ప్రభువైన యేసుచే యివ్వబడేది (మత్తయి 3:11) | 1. మనిషిచే యివ్వబడేది (మత్తయి 28:19). |
| 2. తండ్రియొద్దనుండి క్రీస్తుచే పంపబడ మునుగునంతగా కుమ్మరించబడిన ఆత్మ (యోహాను 15:26; 16:7; అపొ. 10:45) | 2. నీటిలో ముంచబడుట (రోమా 6:4; కొలస్సీ. 2:12). |
| 3. యేసు నామమున తండ్రిచే పంపబడుట (యోహాను 14:26) | 3. తండ్రియొక్కయు, కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామమున మనిషిచే యివ్వబడుట (మత్తయి 28:19). |
| 4. దేవునినుండి నేరుగా యెరూషలేములో కనిపెట్టిన వారికిని, ఎదురుచూడని అన్య - జనులకు (అపొ. 1:4, 5; 10:44) | 4. నమ్మి మారుమనస్సు పొందినవారికి యివ్వ బడింది (అపొ. 2:38, 8:12; 18:8). |
| 5. వాగ్దానముగా పొందింది (అపొ. 1:4, 5) | 5. ఆజ్ఞగా లోబడింది (అపొ. 10:48). |
| 6. అపొస్తలుల కొరకు (అపొ. 1:1-5) | 6. సమస్త జనులకు (మత్తయి 28:19). |
| 7. అపొస్తలులును, తొలిగా అన్యజనులో నుండి మార్పుపొందినవారును పొందారు (అపొ. 1:26-2:4; అపొ. 11:15, 16) | 7. ప్రతిస్థలములోను నమ్మినవారందరు పొందారు (అపొ. 2:41; 8:12; 13, 38, 39; 10:48; 18:8; 19:5). |
| 8. ప్రభువు బోధను బయలుపరచడానిక (యోహాను 14:26) శక్తిని యివ్వడానికి (అపొ. 1:8); అన్యజనులకు ద్వారం తెరవడానికి (అపొ. 10:47; 11:17; 15:7-9) | 8. పాపక్షమాపణ ఉద్దేశింపబడింది (అపొ. 2:38; 22:16; కొలస్స. 2:12, 13). |
| 9. ఆత్మ బాప్తిస్మం పొందినవారు భాషలతో మాట్లాడారు (అపొ. 2:4; 10:44-46) | 9. నీటి బాప్తిస్మం పొందినవారు ఆనందించారు (అపొ. 8:39; 16:33, 34). |
| 10. అపొస్తలుని చిహ్నాలు వచ్చాయి (2 కొరింథీ. 12:12); అన్యజనులకు రక్షణ దేవుని యిష్టమైనట్టు బయలుపరచబడింది (అపొ. 15:7-9). | 10. దేవుని పిల్లలవ్వడం - ప్రతి ఫలాలు (గలతీ. 3:26, 27). |